# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 200 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 28 అక్టోబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




### నాకు రాజకీయ
# అనుభవం లేదు
### కానీ ఎదుర్కొంటా, నిలదొక్కుకుంటా
### టీవీకే తొలిసభలో
### విజయ్ పవర్‌ఫుల్ స్పీచ్

చెన్నై, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం): తనకు రాజకీయ అనుభవం లేకపోవచ్చుని, కానీ పాలిటిక్స్ అంటే భయం లేదని తమిళ నటుడు , తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీ అధినేత దళపతి విజయ్ అన్నారు. రాజకీయం అనేది సినిమా రంగం లాంటిది కాదని, ఇది ఒక

..మిగతా 2లో

# ఘనంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే కుమార్తె వివాహం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె అను శ్రేయా, ఆదిత్యల వివాహం
### నూతన వధువు వరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

శంషాబాద్, అక్టోబర్ 27(ప్రభాత ఉదయం): మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె అను శ్రేయా ,ఆదిత్య ల వివాహం శంషాబాద్‌లోని జిఎంఆర్ ఎరీనా లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ మంత్రి లు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ,మాజీ మంత్రులు మల్లా రెడ్డి , సబితా ఇంద్రారెడ్డి , తలసాని శ్రీనివాస్ యాదవ్ ,జగదీశ్వర్ రెడ్డి , వేముల

..మిగతా 2లో



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### ఎన్టీఆర్ స్టేడియంలో
# ఘనంగా సదర్ ఉత్సవం

- హాకీ స్టిక్స్‌తో స్టెప్పులేసిన సీఎం రేవంత్
- హైదరాబాద్‌లో ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా సదర్ సమ్మేళనం
- ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్
- మూసీ అభివృద్ధికి యాదవులు అండగా నిలవాలని విజ్ఞప్తి
- ఈ సందర్భంగా సదర్ స్టెప్పులేసిన సీఎం



హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం): యాదవ జాతి నిత్యం అభివృద్ధిని కాంక్షించేదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూసీ అభివృద్ధికి సైతం యాదవులు అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో ఎన్టీఆర్ స్టేడియంలో సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాను ముఖ్యమంత్రిగా ఉండడానికి ముఖ్య కారణం యాదవ సోదరులు ఇచ్చిన భరోసా అని గుర్తుచేసుకున్న ఆయన, తెలంగాణ ఉద్యమంలో అంజన్ కుమార్ యాదవ్ పాత్ర మరపురానిదన్నారు. అంజన్ కుమార్‌ను గెలిపించి ఉంటే మంత్రి అయ్యి ఉండేవారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సదర్ స్టెప్పులు : సదర్ అంటే యాదవుల ఖదర్ అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, యాదవులకు రానున్న రోజుల్లో పదవుల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. శ్రీకృష్ణుడిని ఆదర్శంగా తీసుకునే యాదవులు ధర్మం వైపు నిలబడాలని కోరారు. ఇక నుంచి ఏటా ప్రభుత్వమే అధికారికంగా సదర్ ఉత్సవం నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. మూసీ ఆధ్వానంగా తయారైందని, అందుకే మూసీని ప్రక్షాళన చేసి పునరుద్ధరించి అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ నగరం అభివృద్ధి చేయడం యాదవుల బాధ్యత కూడా అని ఉద్ఘాటించారు. యువకుడైన అనిల్ కుమార్‌ను రాజ్యసభకు పంపడం యాదవులపై ముఖ్యమంత్రికి ఉన్న ప్రత్యేక దృష్టికి నిదర్శనమని మంత్రి

..మిగతా 2లో



# మూసీ నిర్వాసితులకు గుడ్ న్యూస్

### మూసీకి సమీపంలోనే రెసిడెన్షియల్ టవర్స్
### కీలక ప్రటన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం): మూసీ నిర్వాసితులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరో శుభవార్త వినిపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా.. మూసీని ప్రక్షాళన చేసి పునరుజ్జీవింపజేస్తామని సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రభుత్వ పెద్దలంతా చెప్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో.. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అక్కడి నుంచి తరలించటం ఇప్పుడు ప్రభుత్వం ముందున్న

..మిగతా 2లో

### వారిని విధుల్లోకి తీసుకోండి..
# లేదంటే మమ్మల్ని సస్పెండ్ చేయండి
### ఆగని ఖాకీల ఆందోళనలు




హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం): 'ఒకే పోలీస్- ఒకే రాష్ట్రం' నినాదంతో బెటాలియన్ కానిస్టేబుళ్లు చేపట్టిన ఆందోళనలు ఆగడంలేదు. నాలుగైదు రోజులుగా నిరసనలు చేస్తున్న తోటి ఉద్యోగులను విధుల నుంచి తొలగించడం సరికాదంటూ మరోమారు ఖాకీలు

..మిగతా 2లో

### కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో అర్ధరాత్రి
# భారీ శబ్దాలతో పార్టీ
### రైడ్ చేసిన పోలీసులు.. డ్రగ్స్ గుర్తింపు



హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ జన్వాడలోని ఫామ్‌హౌస్‌పై సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. జన్వాడ రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్‌పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు. భారీ శబ్దాలతో పార్టీ నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు తనిఖీలు చేశారు. పార్టీలో పాల్గొన్న 24 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా, ఓ వ్యక్తికి కొకైన్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కొకైన్ తీసుకున్నట్లు పరీక్షలో తేలడంతో ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద పోలీసులు

..మిగతా 2లో

### అది ఫామ్‌హౌజ్ కాదు..
# నా బావమరిది ఉండే ఇల్లు
### అది రేవ్ పార్టీ కాదు.. ఫ్యామిలీ దావత్: కేటీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం): తన బావమరిది ఇంట్లో జరిగిన ఫ్యామిలీ దావత్‌ను రేవ్ పార్టీ అంటూ ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మధ్యే జన్వాడలో తాను ఒక ఇల్లు కట్టుకున్నాడని.. ఇండ్లల్లోకి వెళ్లినప్పుడు

..మిగతా 2లో



2

### డ్రగ్స్‌పై కేటీఆర్ ఇప్పుడేమంటారో
### బండి సంజయ్

# కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో అర్ధరాత్రి
# భారీ శబ్ధాలతో పార్టీ

మొదటి పేజీ తరువాయి...

కేసు నమోదు చేశారు. తనిఖీల్లో పోలీసులు విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ యాక్ట్ సెక్షన్ 34 కింద మరో కేసును నమోదు చేశారు. భారీగా విదేశీ మద్యం స్వాధీనం : మద్యం పార్టీలో మొత్తం 35 మంది పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. పాల్గొన్న వారిలో 21 మంది పురుషులు, 14 మంది మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫామ్‌హౌజ్ యజమాని రాజ్ పాకాలా కేటీఆర్ బావమరిదిగా గుర్తించారు. విజయ్ మద్దూరి అనే వ్యక్తి కొకైన్ తీసుకున్నట్లు పోలీసుల పరీక్షల్లో నిర్ధారణ అయింది. కొకైన్ తీసుకున్నట్లు పరీక్షలో తేలడంతో ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా మద్యం పార్టీ చేశారని పోలీసులు గుర్తించారు. ఈ పార్టీలో విదేశీ మద్యం సహా, భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. దీనిపై విచారణ చేపట్టినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. ఏ1గా ఫామ్‌హౌస్ సూపర్‌వైజర్ కార్తిక్, ఏ2గా కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలను చేర్చామన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పార్టీ నిర్వహించినట్లు చెప్పారు. కర్ణాటక లిక్కర్‌తోపాటు విదేశీ మద్యం కూడా కూడా స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏడు లీటర్ల మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే రాజ్ పాకాల పరారీలో ఉన్నారని, విచారణలో మరికొన్ని వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ఫామ్‌హౌస్‌లో క్యాసినో పరికరాలు : క్యాసినో పరికరాలు సైతం స్వాధీనం చేసుకోవడంతో క్యాసినో నిర్వహించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫామ్‌హౌస్‌లో ప్లేయింగ్ కార్డ్స్, ప్లాస్టిక్ కైన్స్ వంటివి కూడా స్వాధీనం చేసుకున్నారు. భారీ శబ్దాలతో పార్టీ నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు తనిఖీలు చేశారు. 30 ఎకరాల్లో రాజ్ పాకాల ఫామ్‌హౌస్ విస్తరించి ఉంది. ఈ ఫామ్‌హౌస్ పార్టీపై బీజేపీ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తోంది. ఇప్పటికే రాజధానిలో అధిక మొత్తంలో డ్రగ్స్, గంజాయిలను పోలీసుల స్వాధీనం చేసుకుంటున్నారు. ఇప్పుడు ఈ జన్వాడ ఫామ్‌హౌస్ అర్ధరాత్రి పార్టీ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.




మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు వివాహంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్

# ఘనంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే కుమార్తె వివాహం

మొదటి పేజీ తరువాయి...

ప్రశాంత్ రెడ్డి దంపతులు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు సునీత లక్ష్మా రెడ్డి , మాధవరం కృష్ణా రావు , కె పి వివేకానంద గౌడ్ , లక్ష్మా రెడ్డి , సుధీర్ రెడ్డి , కాలేరు వెంకటేష్ , ముఠా గోపాల్ , మాగంటి గోపీ నాథ్, వెన్నెం శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి , రాజ్ గోపాల్ రెడ్డి ,పోచారం శ్రీనివాసరెడ్డి , వివేక్ వెంకట స్వామి , ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , పార్మమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్ , ఎమ్మెల్సీలు శంబీపూర్ రాజు , నవీన్ రావు లు తదితరులు హాజరై వధవరులను ఆశీర్వదించారు.



నూతన దంపతుల ను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి ,ఎమ్మెల్యే టి హరీష్ రావు



## నాకు రాజకీయ అనుభవం లేదు
### కానీ ఎదుర్కొంటా, నిలదొక్కుకుంటా

మొదటి పేజీ తరువాయి...

యుద్ధభూమి అని చెప్పారు. ఇక్కడ కొంచెం సీరియస్‌గానే ఉంటుందన్నారు. పాము అయినా, రాజకీయం అయినా దానిని సీరియస్‌గా తీసుకోవాలా? లేదా నవ్వుతూ చేతుల్లోకి తీసుకోవాలా? అనేది మనమే నిర్ణయించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ రాజకీయ రంగాన్ని తాను ఎదుర్కోగలనని, నిలదొక్కుకోగ లనని విజయ్ తెలిపారు. విల్లుపురం సమీపంలో నిర్వహించిన టీవీకే పార్టీ మొదటి సభ(మానాడు)లో ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రసంగం చేశారు. వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులకు పార్టీ సిద్ధాంతాలను వివరించారు.

**కెరీర్‌ని పీక్‌లో వదిలేసి వచ్చా**

ఈ సభలో పార్టీ భావజాలాన్ని వెల్లడించిన విజయ్, "ద్రవిడ వాదాన్ని, తమిళ జాతీయ వాదాన్ని వేరు చేయబోము. తమిళనాడుకు ఇవి రెండు కళ్లులాంటివి. లౌకిక, సామాజిక న్యాయ సిద్ధాంతాలే మా భావజాలం. దాని ఆధారంగానే పని చేస్తాం. రాజకీయాల్లో ఫెయిల్యూర్స్, సక్సెస్ స్టోరీలు చదివాక, నేను నా కెరీర్‌ని పీక్‌లో వదిలేసి మీ అందరిపై అచంచలమైన విశ్వాసాన్ని ఉంచి, మీ విజయ్‌గా ఇక్కడ నిలబడ్డాను" అన్నారు.

**పిల్లలం కాదు**

"రాజకీయాల్లో మమ్మల్ని పిల్లలమంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కానీ అమితమైన ఆత్మవిశ్వాసంతో మనం సర్పం (రాజకీయం)తో ఆడుకునే పిల్లలం. పెరియార్ ఈవీ రామస్వామి, కె.కామరాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్, వేలు నాచియార్, అంజలి అమ్మాళ్ ఆశయాలతో పార్టీని నడిపిస్తాం" అని విజయ్ అన్నారు.

**పొత్తులపై క్లారిటీ**

భాజపా నిరంకుశత్వంతో వ్యవహరిస్తుందని విజయ్ విమర్శించారు. డీఎంకే ద్రవిడియన్ నమూనాపైనా కూడా ఆయన విరుచుకుపడ్డారు. తన రాజకీయ ప్రయాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అరియలూరులో నీట్ విద్యార్థిని అనిత ఆత్మహత్య ఉదంతాన్ని గుర్తు చేస్తూ ఆ పరీక్షపై తన వ్యతిరేక వైఖరిని ఈ సందర్భంగా ప్రకటించారు. తనను ఆర్టిస్ట్ అంటూ పలువురు చేస్తోన్న విమర్శలకు గట్టిగా బదులిచ్చారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఎంజీఆర్, ఎన్టీఆర్ పేర్లను ప్రస్తావించారు. పొత్తులపై మాట్లాడుతూ "రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మమ్మల్ని పూర్తిస్థాయి మెజార్టీతో గెలిపిస్తారని విశ్వసిస్తున్నాం. ఒక వేళ ఏవైనా పార్టీలు పొత్తు పెట్టుకోవాలనుకుంటే, వారికి అధికారంలో భాగస్వాముల్ని చేస్తాం" అన్నారు.

**సమ సమాజ సాధనే లక్ష్యం!**

సభా వేదికపై టీవీకే పార్టీ నేత ప్రొఫెసర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, తమిళగ వెట్రి కళగం పార్టీ సిద్ధాంతాలు, విధానాలను వివరించారు. "పుట్టుకతోనే మనుషులంతా సమానం. సమ సమాజాన్ని సృష్టించడమే పార్టీ లక్ష్యం. దీంతో పాటు లౌకికవాదం, రాష్ట్ర స్వయంప్రతిపత్తి, సమ్మిళిత అభివృద్ధి, ద్విభాషా విధానం, అవినీతిపై పోరాటం, తిరోగమన ఆలోచనల తిరస్కరణ, డ్రగ్స్ రహిత తమిళనాడు వంటివి ప్రధాన అంశాలు"గా పేర్కొన్నారు. అనంతరం మరో నేత కేథరిన్ మాట్లాడుతూ, "మధురైలో సచివాలయం శాఖ ఏర్పాటు, కుల గణన , విద్యను రాష్ట్ర జాబితాలోకి మార్చేందుకు ఒత్తిడి చేయడం, గవర్నర్ పదవి రద్దుకు ప్రతిపాదన, మూడింట ఒక వంతు స్థానాలు మహిళలకు కేటాయించడం" లాంటివి తమ లక్ష్యాలుగా పేర్కొన్నారు.

**కిక్కిరిసిన సభాప్రాంగణం**

విల్లుపురంలో ఏర్పాటు చేసిన ఈ సభకు లక్షలాది మంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు, విజయ్ అభిమానులు హాజరయ్యారు. దీనితో మైదానం కిక్కిరిసిపోయింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని దళపతి విజయ్ ఇప్పటికే ప్రకటించారు. ద్రవిడ పార్టీలైన అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేలతో పాటు బీజేపీని కూడా ఆయన శాసనసభ ఎన్నికల్లో ఎదుర్కోవాల్సి ఉంది.

## అది ఫామ్‌హౌజ్ కాదు..
# నా బావమరిది ఉండే ఇల్లు

మొదటి పేజీ తరువాయి...

అందర్నీ పిలవలేదని దసరా, దీపావళి సందర్భంగా పిలుచుకున్నాడని అని చెప్పారు. కానీ కొంతమంది దాన్ని రేవ్ పార్టీ అని సోషల్‌మీడియాలో ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఆ ఫ్యామిలీ దావత్‌లో 70 ఏళ్ల తన అత్తమ్మతో పాటు.. చిన్న పిల్లలు ఉన్నారని.. దాన్ని రేవ్ పార్టీ అని ఎలా అంటారని ప్రశ్నించారు. అసలు రేవ్ పార్టీ అంటే అర్థం తెలుసా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ' కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి వరుస వైఫల్యాలు. వంద రోజుల్లో చేస్తానన్న ఆరు గ్యారంటీలు కావచ్చు.. మూసీ కుంభకోణం కావచ్చు.. లేదా.. బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండరే కావచ్చు.. వారు చేస్తున్న వివిధ స్కామ్‌లను ఎండగడుతూ ప్రధాన ప్రతిపక్షంగా నిరంతరం బీఆర్ఎస్ పార్టీ ఈ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేవిధంగా వ్యవహరిస్తుంది. జంకకుండా, బెదరకుండా, ఎక్కడా రాజీ పడకుండా గత 11 నెలలుగా ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా అన్ని తట్టుకుంటూ మా కార్యకర్తలు, నాయకులు ధీరోదాత్తంగా కేసీఆర్ నేర్పిన ఉద్యమబాటలో నడుస్తూ వచ్చాం. ఈ రోజు వాటికి రాజకీయంగా సమాధానం చెప్పే సమర్థత లేదు. రాజకీయంగా మేం లేవనెత్తిన ప్రశ్నలకు వివరణాత్మకంగా ప్రజల్ని సంతృప్తిపరిచేవిధంగా సమాధానం చెప్పే పరిస్థితి అంతకంటే లేదు. ఆరు గ్యారంటీల అమలు గానీ.. ఇంకా చాలా విషయాలపై ప్రభుత్వంలో ఏ ఒక్కరూ ముందుకొచ్చి సమాధానం చెప్పే పరిస్థితి లేదు. అందుకే మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కోలేక.. మా కుటుంబసభ్యులు, మా బంధువుల మీద కేసులు బనాయించి, కుట్రలు చేసి, మా మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయాలి, ఆత్మస్థైర్యం దెబ్బతీయాలి, ఈ కుట్రలతో మా గొంతు నొక్కాలనే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నట్లు కనిపిస్తుంది.' అని కేటీఆర్ అన్నారు. కానీ రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీకి చెప్పేది ఒక్కటే అని.. తాము ఉద్యమంలో అడుగుపెట్టిన నాడే చావుకు తెగించి వచ్చిన వాళ్లమని గుర్తుచేశారు. కేసులకో.. మీరు చేసే చిల్లర ప్రయత్నాలకు భయపడేవాళ్లం కాదని స్పష్టం చేశారు రేవ్ పార్టీ అంటూ ఇవాళ పొద్దుట్నుంచి ఒక ప్రహసనంలా ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ' ఇవాళ తెలంగాణలో ఒక కుటుంబం తన కుటుంబసభ్యులతో, బంధుమిత్రులతో దసరాకో, దీపావళికో.. తమ ఇంట్లో దావత్ చేసుకోవడం కూడా తప్పేనట. దానికి కూడా పర్మిషన్ కూడా తీసుకోవాలట. ఇది ఎన్నడూ లేదు కాబట్టి మాకు తెల్వది.' అని అన్నారు. ' ఇక అది ఫామ్ హౌజ్ అని అంటున్నారు. అది ఫామ్‌హౌజ్ కాదు అది నా బావమరిది రాజ్ పాకాల ఉండే ఇల్లు. ఆయన హైదరాబాద్‌లోని ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉంటుండె. అక్కడ ఇల్లు ఖాళీ చేసి 15 రోజుల కిందట జన్వాడలోని రిజర్వ్ కాలనీలో కట్టుకున్న ఇంటిలో గృహప్రవేశానికి వెళ్లిండు. ఇండ్లళ్లకు పోయినప్పుడు బంధుమిత్రులను పిలవలేకపోయిండు.. వాళ్లందర్నీ దసరా, దీపావళి సందర్భంగా పిలుచుకుని ఇండ్లళ్లకు పోయిన దావత్ అది.. ఫ్యామిలీ ఫంక్షన్ అది' అని కేటీఆర్ స్పష్టం చేశారు. సోషల్‌మీడియాలో కొంతమంది పైశాచికత్వంతో అది రేవ్ పార్టీ అని చెబుతున్నారని మండిపడ్డారు. రేవ్ పార్టీ అంటే అసలు అర్థం తెలుసా మీకు. ఆ దావత్‌లో మా అత్తమ్మ ( నా భార్య వాళ్ల తల్లి ) ఉంది.. చిన్న పిల్లలు ఉన్నారు. రెండు, నాలుగు, ఏడేళ్ల వయసు ఉన్న పిల్లల నుంచి డెబ్బై ఏళ్ల వయసు ఉన్న పెద్దావిడ దాకా ఉంటే.. ఒక కుటుంబమంతా బంధుమిత్రులతో కలిసి భోజనం చేస్తుంటే.. దాన్నొక భూతద్దంలో పెట్టి రేవ్ పార్టీ అని ప్రచారం చేసి ఇవాళ పైశాచిక ఆనందం పొందుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అది ఫామ్‌హౌజ్ కాదు తన బావమరిది ఇల్లు అని.. అక్కడ జరిగింది ఫ్రెండ్స్, ఫ్యామిలీ గ్యాదరింగ్ అని పునరుద్ఘాటించారు. ' పురుషులు, మహిళలు పార్టీలో ఉన్నారని పొద్దుట్నుంచి మాట వింటూనే ఉన్నా.. వాళ్లు పురుషులు, మహిళలు కాదు.. భార్యాభర్తలు.. కుటుంబసభ్యులు. వాళ్లను కూడా విడదీసి పురుషులు, మహిళలు అంటూ అనుమానాలు కలిగేవిధంగా ప్రచారం చేశారు.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు21 గంటలు శోధించి చివరికి తెలుసుకున్నదేంటని ప్రశ్నించారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా వారి తీరు ఉందని ఎద్దేవా చేశారు. డ్రగ్స్ ఆనవాళ్లు ఏమీ దొరకలేవని ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎక్సైజ్ సీఐనే స్టేట్‌మెంట్లు ఇచ్చారని చెప్పారు. ఫ్యామిలీ అంతా కూర్చొని పార్టీ చేసుకునే దగ్గర డ్రగ్స్ అని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇక్కడ బాధాకరమైన విషయమేంటంటే.. పురుషులు, మహిళలు అంటూ అనుమానం కలిగేలా మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. అక్కడ యూరిన్ టెస్టులు చేసింండ్రు. పొద్దుట్నుంచి తన బావమరిదిని కాంగ్రెస్, బీజేపీ నాయకులు దూషిస్తున్నారని అన్నారు. ఇవాళ తన బావమరిదితో పాటు 12 మందికి నెగెటివ్ వచ్చిందని తెలిపారు. ఒక వ్యక్తిది మాత్రమే పాజిటివ్ వచ్చిందని అన్నారు. ఆ ఒక్కడికి పాజిటివ్ వస్తే ఆయన ఎక్కడ డ్రగ్స్ తీసుకున్నడో అది శోధించకుండా, ఇవాళ ఈ విచ్ హంటింగ్ ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

## డ్రగ్స్‌పై కేటీఆర్
# ఇప్పుడేమంటారో
### బండి సంజయ్

**హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత సూర్యుడు):** బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది డ్రగ్స్ పార్టీలో పట్టుబడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. కేటీఆర్ బావమరిది ఫామ్హౌస్లోనే రేవ్ పార్టీలా అని ప్రశ్నించారు. తన బావమరిది రాజ్ పాకాల ఫామ్హౌస్లో డ్రగ్స్పై కేటీఆర్ ఏం సమాధానం చెబుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ తీసుకుంటూ అడ్డంగా దొరికినా బుకాయిస్తాడేమో? అని చురకలు అంటించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే సమగ్ర విచారణ జరపాలని అన్నారు. పార్టీ జరిగే సమయంలో రికార్డ్ అయిన సీసీ ఫుటేజ్ సహా ఆధారాలు ధ్వంసం కాకుండా చూడాలని పోలీసులను కోరారు. బడా నేతలతో సహా రేవ్పార్టీలో ఉన్న వాళ్లందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫాం హౌస్లో రేవ్ పార్టీ కలకలం రేపింది. నిన్న సమాచారం అందుకున్న పోలీసులు.. ఫాం హౌస్ ల , ఓ తనిఖీలు చేపట్టారు. మొత్తం ఈ పార్టీలో 21 మంది మహిళలు, 14 మంది పురుషులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిన్న వీరందరితో కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల రేవ్ పార్టీ నిర్వహించాడు. పక్కా సమాచారంతో పోలీసుల దాడులు చేసి డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న వారందరికీ టెస్టులు జరిపారు. ఈ టెస్టుల్లో విజయ్ మద్దూరి అనే వ్యక్తికి కొకెయిన్ పాజిటివ్ వచ్చింది. విజయ్ మద్దూరిపై కేసు నమోదు చేశారు. పర్మిషన్ లేని 10 లీటర్ల ఫారిన్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలపై కేసు నమోదు చేశారు. జన్వాడ రిజర్వ్ కాలనీలో రాజ్ పాకాల ఫాం హౌస్ ఉంది.

## వారిని విధుల్లోకి తీసుకోండి..
# లేదంటే మమ్మల్ని సస్పెండ్ చేయండి

మొదటి పేజీ తరువాయి...

రోడెక్కారు. నిర్ణీత సమయం లేని విధుల వల్ల కుటుంబంతో సమయాన్ని గడపలేకపోతున్నామంటూ ర్యాలీ నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ కార్యాలయాల ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఏక్ స్టేట్- ఏక్ పోలీస్ అనే నినాదంతో కొద్ది రోజులుగా బెటాలియన్ కానిస్టేబుళ్లు ఆందోళన చేస్తున్నారు. నిర్ణీత పరిధి లేని విధుల వల్ల కుటుంబంతో సమయం గడపలేకపోతున్నామని రోడెక్కి నిరసన తెలిపారు. సిరిసిల్ల పట్టణం సర్దాపూర్‌లోని 17వ బెటాలియన్‌లో కానిస్టేబుళ్లు ఆందోళనకు దిగారు. అనంతరం కమాండెంట్ శ్రీనివాసరావు ఛాంబర్ వద్ద బైఠాయించి కమాండెంట్ పాలన వద్దంటూ నినాదాలు చేశారు. మీడియాతో మాట్లాడినందుకు సస్పెండ్ చేసిన ఆరుగురు కానిస్టేబుళ్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేదంటే, ఆందోళనలో పాల్గొన్న 200 మందిని సైతం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలంటూ నిరసన : వరంగల్ జిల్లా మామునూరులో టీజీఎస్పీ 4వ బెటాలియన్‌లోనూ కానిస్టేబుళ్లు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన చేశారని పలువురు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు వేయడం సరికాదన్నారు. సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని మామునూరు 4వ బెటాలియన్ కమాండెంట్ ఆఫీస్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. నల్గొండలోని అన్నెపర్తి 12 వ పటాలంలోనూ ఆరుగురు సిబ్బందిని అధికారులు సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఖాకీలు ఆందోళన చేపట్టారు. బెటాలియన్ కానిస్టేబుళ్లపై సస్పెన్షన్‌ను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి 7వ బెటాలియన్ కానిస్టేబుల్స్, డిప్యూటీ కమాండెంట్ ఎమ్‌వై సురేశ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

# మూసీ నిర్వాసితులకు గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి...

అతిపెద్ద టాస్క్‌గా మారింది. అటు నిర్వాసితులు, ఇటు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో.. నిర్వాసితులకు డబులు బెడ్ రూం ఇండ్లు ఇస్తామని.. ఖర్చులకు గానూ 25 వేలు కూడా ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే.. ఇప్పటికే కొందరు డబుల్ బెడ్ రూం ఇండ్లలోకి వెళ్లినట్టు ప్రభుత్వం చెప్తుండగా.. మిగతా వారు ఇంకా ఒప్పుకోకపోవటం గమనార్హం. అయితే.. మూసీ నిర్వాసితుల కోసం అవసరమైతే.. రేసింగ్ కోర్టు, అంబర్ పేట పోలీస్ బెటాలియన్‌ను శివార్లలోకి తరలించి అక్కడ.. డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించగా.. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. మూసీకి సమీపంలోనే.. అన్ని వసతులతో కూడిన రెసిడెన్షియల్ టవర్స్ నిర్మించి.. నిర్వాసితులకు అందిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం(అక్టోబర్ 27న) రోజున హైటెక్ సిటీలో నిర్వహించిన ఓ ప్రాపర్టీ షోకు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి విక్రమార్క.. తెలంగాణ ప్రభుత్వం మూసీ సుందరీకరణపై కట్టుబడి ఉందని.. ఇందులో భాగంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే మూసీ నిర్వాసితుల కోసం నదికి సమీపంలోనే రెసిడెన్షియల్ టవర్స్ నిర్మిస్తామని ప్రకటించారు. ప్రభుత్వమే నిర్మించే ఈ రెసిడెన్షియల్ టవర్స్‌లో అన్ని రకాల సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. వీటితో పాటు.. మూసీ నిర్వాసితుల పిల్లలు చదువుకునేందుకు పాఠశాలల ఏర్పాటు, మహిళాలకు స్వయం సహాయక సంఘాలు, చిన్న తరహా వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలా ఉంటే.. మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను ఇబ్బందులు పెడుతోందంటూ.. ప్రతిపక్ష పార్టీ గగ్గోలు పెడుతున్నాయని భట్టి విమర్శించారు. ఉన్న ఇంటిని లాక్కొని.. వేరే దగ్గర ఇళ్లు ఇస్తామంటున్నారంటూ.. నిర్వాసితులను ఆందోళనకు గురి చేస్తున్నారంటూ భట్టి విక్రమార్క మండిపడ్డారు.

# ఫిట్నెస్‌లో పోలీసులకు శిక్షణ తరగతులు



ఫిట్నెస్ శిక్షణలో పోలీసులు



ఫిట్నెస్ శిక్షణలో పోలీసులు



రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్

బుద్వేల్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీసులకు వారంలో ఒక రోజు ఫిట్నెస్ , క్రమశిక్షణ గురించి తరగతులు నిర్వహిస్తున్నారు. ఏసీపీ తుల శ్రీనివాస్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్‌లు క్యాస్ట్రో, నరేందర్, వెంకట్రామి రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులను వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్నారు.

**ఫిట్‌గా ఉండడానికె : ఏసీపీ తుల శ్రీనివాస్ :**

పోలీసులు ఫిట్ గా ఉండడానికి ప్రతి శనివారం వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో గంట సమయం ఫిట్నెస్ తోపాటు క్రమశిక్షణ గురించి తరగతులు నిర్వహిస్తున్నాం. అందరిని ఒకే చోట కలుసుకోవడం , వారి సూచనలు వినడం , వారికి ఫిట్నెస్ లో శిక్షణ ఇవ్వడం , విధి నిర్వహణలో నడుచుకోవాల్సిన విధానాలను తెలియజేయడం జరుగుతుంది.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

## సమన్వయంతో డివిజన్ అభివృద్ధి పథంలో నడిపించుకుందాం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, అక్టోబర్ 27(ప్రభాత ఉదయం) డివిజన్ ను సమగ్ర అభివృద్ధి చేపట్టి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం మైలార్ దేవ్ పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో దక్షిణ కొరియా పర్యటన ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి సన్మానించారు. ప్రేమావతి పేట్,వాంబే కాలనీ, ఆపో్కా కాలనీ, మార్కండేయ నగర్, పద్మశాలి పురం, సాయిబాబా నగర్ కాలనీ, బాబుల్ రెడ్డి నగర్ కాలనీలోని కాంగ్రెస్ కార్యకర్తలు,సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ...పార్టీలో ఉన్న పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి డివిజన్ అభివృద్ధి పథంలో నడిపించుటకుహోముందుకు రావాలని పిలుపునిచ్చారు.



రూపా దేవిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు, బంధువులు

## హిందీ విభాగంలో డాక్టరేట్ అందుకున్న రూపా దేవి

రాజేంద్రనగర్, అక్టోబరు 27(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ శివరాం పల్లి కి చెందిన రూపా దేవి హిందీ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ఆమె శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. రాజేంద్ర యాదవ్ కే కథ సాహిత్య మే చేతన కే అయామ్ అనే అంశంపై డాక్టర్ రాజశ్రీ మోరే పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల హిందీ విభాగం నుంచి డాక్టరేట్ పొందానని రూపాదేవి తెలిపారు . ఆమెను సహచర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు అభినందించారు.



రూపాదేవి

**అన్ని రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న రూపా దేవి :**

శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న రూపా దేవి అన్ని రంగాలలో ప్రతిభ కనబరుస్తూ చురు కైనా పాత్ర పోషిస్తుంటారు. చిత్రలేఖనం వేయడం, కవితలు రాయడం, వీణ వాయించడంతోపాటు పాఠశాలలో ఎలాంటి కార్యక్రమాలు జరిగినా ఆమె ముందుండి పనిచేస్తారు. డాక్టరేట్ పొందిన రూపా దేవికి ఉపాధ్యాయులతో పాటు జర్నలిస్టు మిత్రులు కూడా అభినందనలు తెలిపారు.



రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షునిగా నియమితులైన మల్ల గల యాదన్నకు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్

## బీఎస్పీ రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడిగా మల్లగల్ల యాదన్న

బుద్వేల్, అక్టోబరు 27(ప్రభాత ఉదయం): బీఎస్పీ రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం రాజేందర్ నగర్ లో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి ప్రవీణ్ కుమర్ అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అథితులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండేల ధర్మేందర్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కాటిపాక రమేష్,జిల్లా ప్రదన కార్యదర్శి పానుగంటి ప్రవీణ్ ,జిల్లా కార్యదర్శి నితీన్ కిషోర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్ల గల యాదన్నను రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ ని గ్రామ గ్రామాన బలోపెతం చేయాలని కోరారు . అనంతరం యాదన్న మాట్లాడుతు, బీ ఎస్పి రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షునిగా రెండవ సారి ఎన్నుకున్నాందుకు రాష్ట్ర కార్యవర్గానికి , జిల్లా కార్యవర్గానికి , సినియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలను,కుల,మత,జాతి,లింగబేదలు లేకుండా కలుపుకు పోతనన్నారు. నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలైన పోరాడి సాధించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు నియోజకవర్గం నూతన కమీటి ప్రకటించి ప్రతినిధులకు నియామక పత్రాలను అందించారు. అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా మల్లగల్ల యాదన్న ఉపాధ్యక్షులుగా బుడుత దశరత్ ప్రధాన కార్యదర్శిగా యాపచెట్టు యాదగిరి,కార్యవర్గ సభ్యులు దామోదర్ కోశాధికారిగా అదిరాల శ్రీనివాస్ ,రాజశేఖర్,పవన్,రవితేజ, బాలప్రసాద్, తదితరులు నియమితులైనారు.



ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

## వ్యవసాయ కోర్సుల ప్రవేశాలలో ప్రైవేటు సంస్థల మాయాజాలంలో పడొద్దు

### వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

బుద్వేల్, అక్టోబరు 27(ప్రభాత ఉదయం): తెలంగాణా రాష్ట్రం లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక్కదానికే ఏ గ్రేడ్ తో కూడిన ఐకార్ గుర్తింపు ఉందని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య స్పష్టం చేశారు. విద్యార్థులు, తల్లితండ్రుల ప్రయోజనార్థం ఈ ప్రకటన జారీ చేస్తున్నట్లు తెలిపారు. గుర్తింపులేని ప్రైవేటు కళాశాలల తో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కు ఎలాంటి సంబధం లేదని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం లో సీట్లు ఇప్పిస్తామని ప్రచారం చేసుకునే దళారుల మాటలు విద్యార్థులు , వారి తల్లిదండ్రులు నమ్మి మోసపోవద్దని తెలిపారు. అలాంటి వ్యక్తులు, సంస్థలతో విశ్వవిద్యాలయానికి ఎలాంటి సంబంధం, భాగస్వామ్యం లేదని వివరించారు. ప్రవేశాల సమయం లో అప్రమత్తం గా ఉండాలని విద్యార్థులు, తల్లితండ్రులకి ఆయన సూచించారు. ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ప్రత్యేక కోటాలో ఫీజులు భారీగా తగ్గించడమే కాకుండా... సీట్లు కూడా పెంచామని.. పెంచిన సీట్లను కౌన్సెలింగ్ ద్వారా ప్రతిభ ఆధారం గానే ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విసిద్యాలయం రెగ్యులర్, ప్రత్యేక కోటా లో ప్రవేశాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.ఎటువంటి మధ్య దళారీలు, కన్సల్టెంట్ ల పైన ఆధార పడవద్దని, వారి మాయ మాటలని నమ్మ వద్దని ఉపకులపతి మరోసారి సూచించారు. ఇతర అనధికారిక వెబ్ సైట్ లలో లభ్యం అయ్యే సమాచారానికి విశ్వవిద్యాలయానికి సంబంధం లేదని తెలిపారు. పెంచిన ప్రత్యేక కోటాసీట్ల భర్తీ కోసం ప్రస్తుతం ఆన్లైన్‌లో దరఖాస్తులు నవంబర్ 1వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని.. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రవేశాలకి సంబంధించిన సమాచారం కొరకు తల్లితండ్రులు, విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్ సైట్ www.pjtsau.edu.in మాత్రమే చూడవలసిందిగా ఉప కులపతి జానయ్య సూచించారు.

# హైదర్ గూడ దుర్గామాత ఆలయ పునరుద్ధరణ

### దుర్గామాత ఆలయ పునరుద్ధరణ పూజలు చేస్తున్న స్థానిక నాయకులు





రాజేంద్రనగర్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌గూడలో గల పురాతన దుర్గామాత ఆలయాన్ని పునరుద్ధరనకు శ్రీకారం చుట్టారు. ఆదివారం హైదర్ గూడ లోని అతి పురాతనమైన దుర్గామాత దేవాలయన్ని పునరుద్ధరణ పనులకు ఉదయం 7 గంటలకు గణపతి, నవగ్రహ పూజ, అభిషేకం,హెూమం చేసి గర్భాలయంలో ఉన్న పురాతన విగ్రహాన్ని రోహితులు మహేష్, భవాని ఆధ్వర్యంలో గోమాత ద్వారా తీసి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు శెట్టి గారి వసంత రావు సుజాత దంపతులు, శెట్టి గారి రమేష్ , శెట్టి గారి నరేందర్ ( చిన్న) కుటుంబ సభ్యులు చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి , నారగూడెం మల్లారెడ్డి ,మ్యాడమ్ రామేశ్వరరావు , సీనియర్ జర్నలిస్ట్, సామాజికవేత్త మ్యాడమ్ మధుసూదన్, మొండ్ర నరసింహ , భక్త సమాజం అధ్యక్షులు, బర్ల మల్లారెడ్డి , మొండ్ర కొమురయ్య , వనం నరసింహ , షాబాద విజయ్ కుమార్ ,మ్యాడం జెవంత్, కుమ్మరి కళావతి , సిహెచ్ రవి , శ్రీను,కె. హరి,శ్రీశైలం, కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.





జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై డిసిపి చింతమనేని శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత

## జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై విచారణ జరిపించాలి

### ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత

రాజేంద్రనగర్, అక్టోబర్ 27(ప్రభాత ఉదయం) జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై విచారణ జరిపించాలనిఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత పోలీస్ అధికారులను ఆదివారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో శనివారం రాత్రి జన్వాడ ఫార్మ్ హౌస్ లో జరిగిన రేవ్ పార్టీ, డ్రగ్స్ వినియోగం, అనుమతి లేని మద్యం, తడితడ అంశాలు, మాజీమంత్రి కేటీఆర్ స్వయానా బావమరిది రాజు పాకాల ఇందులో నిందితుడు అని దానిపై సమగ్ర విచారణ జరిపి అందులో ఎవరు ఉన్న శిక్షించాలని డిమాండ్ చేశారు . ఈ అంశంపై సైబరాబాద్ పోలీస్ సీపీ కి ఫిర్యాదు చేసిన వారిలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత , మహిళ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ మన్నా చర్చిలో ఘనంగా ఆరాధన

బుద్వేల్, అక్టోబరు 27(ప్రభాత ఉదయం):రాజేంద్ర నగర్ మన్నా చర్చిలో ఆదివారం ఆరాధన ఘనంగా జరిగింది. సిస్టర్ సిహెచ్ ప్రభావతి, రెవరెండ్ సిహెచ్ జాన్ మోజెస్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆరాధనలో విజయనగరం కు చెందిన సిస్టర్ విజయ ప్రేమనందం బైబిల్ సందేశాలను అందజేశారు. యెషయా 38 :1 అధ్యాయంలో హిజ్కియా అపాయకరమైన దినాలలో యధార్థ హృదయముతో కన్నీళ్లు విడచుచు గోడతట్టు తిరిగి ప్రార్థన చేయగా దేవుడు ఆయనకు 15 సంవత్సరాల ఆయుష్షు ఇచ్చాడని వివరించారు. కష్టాలు, ఇబ్బందులు క్రైస్తవులకే వస్తాయని , వాటిని తట్టుకొని నిలబడి ప్రార్థించినప్పుడు దేవుడు సమాధానం ఇస్తాడని వివరించారు. సొమ్మ సిల్లు వారికి బలమిచ్చువాడు ఆయనే అన్నారు . నూతన బలము పొందుకొని పక్షి రాజు యవ్వనం వలె మారుస్తాడని తెలిపారు. తమ అన్నయ్య సిహెచ్ జాన్ మోజెస్ గురించి వివరించారు. మంచి మనసున్న వ్యక్తి అని ఆయన ఆరోగ్యంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా భిలాయి కి చెందిన సిస్టర్ శిరోమణి సాక్ష్యం చెప్పారు. రాజేంద్రనగర్ లో సేవ చేస్తున్న మా అన్నయ్య రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ కుటుంబం పట్ల , సోదరీమణుల పట్ల ఎంతో ప్రేమ కనబరిచే వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. ఆయన నిస్వార్థంగా దేవుని సేవ జరిగిస్తున్నాడని తెలిపారు. వదిన సీహెచ్ ప్రభావతి అన్నయ్య, అల్లుళ్ళు ప్రేమ్ , చిన్ను లు దేవుని సేవలో ఉన్నరన్నారు. ఈ సందర్భంగా బిలాయి కి చెందిన గాబ్రియేల్ రాజు వారి సంఘ సభ్యులు తో కలిసి దేవునికి స్తుతి గానము చెల్లించారు. ఆరాధనలో సిస్టర్ సిహెచ్ ప్రభావతి, బ్రదర్ గ్లాడి ప్రేమ్ సన్ , సిస్టర్ కృపారత్నం పాల్గొని ప్రార్థన లు చేశారు. చివరగా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్ ఆశీర్వాదంతో ఆరాధన కార్యక్రమాలు ముగిసాయి.



బైబిల్ సందేశాలను వివరిస్తున్న విజయనగరానికి చెందిన సిస్టర్ విజయ ప్రేమానందం



సాక్ష్యం చెప్తున్న భిలాయికి చెందిన సిస్టర్ శిరోమణి



పాటలు పాడుతున్న భిలాయికి చెందిన గాబ్రియల్ రాజు , బృందం

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# నైపుణ్యాలు భవిష్యత్తులో బాగా డిమాండ్

**పారిశ్రామిక డిజైనర్ అమిత్ కృష్ణ గులాటీ**

**సృజనాత్మకంగా ఉండే సామర్థ్యం తో భవిష్యత్తు మనుగడ**

హైదరాబాద్(శంషాబాద్), అక్టోబర్ 28(ప్రభాత ఉదయం)కలర్ చాంప్ '24 జాతీయ స్థాయి కళ(ఆర్ట్) పోటీ జరిగింది. భారతదేశం అంతటి నుండి వచ్చిన చిన్నారులు కళాత్మక ప్రతిభ ప్రదర్శించారు . కలర్ చాంప్ '24, భారతదేశం అంతటా కళాత్మక ప్రతిభకు ప్రత్యేకమైన గొప్ప ప్రదర్శన హైదరాబాద్‌లో ఆదివారం శంషాబాద్‌లోని ఎస్ ఆర్ క్లాసిక్ కన్వెన్షన్‌లో జరిగింది.అమిత్ కృష్ణ గులాటీ, పారిశ్రామిక డిజైనర్, వ్యవస్థాపకుడు , విద్యావేత్త , నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (%చీ×ణ%) అహ్మదాబాద్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ %ది% ఆర్కిటెక్చర్ (%ూూా%) ఢిల్లీ , ఇండియన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (%×ూూ%) ఢిల్లీలో విజిటింగ్ ఫ్యాకల్టీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అతను ఇంక్యుబిస్ సహ-వ్యవస్థాపకుడు కూడా - భారతదేశం యొక్క అగ్రగామి ఆర్కిటెక్చర్ %ది% డిజైన్ కంపెనీలలో అది ఒకటి.దాదాపు 2000 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు , గ్లోబల్ ఆర్ట్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... కళలో తప్పు లేదా ఒప్పు ఉండదు . కళ ఎల్లప్పుడూ సరైనది. కళ ఒక ముఖ్యమైన నైపుణ్యం. ఇది ప్రజలను సంతోషపరుస్తుంది. కళ కష్టమైన విషయాలను సులభంగా నేర్చుకునేలా చేస్తుంది. ఒక చిత్రం కష్టమైన విషయాన్ని సులభతరం చేస్తుంది అన్నారు ఆయన క్రిటికల్ థింకింగ్(విమర్శనాత్మక ఆలోచన), ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ (సమస్య పరిష్కార నైపుణ్యాలు), డిజైన్ థింకింగ్స్, క్రియేటివిటీ (సృజనాత్మకత) కొత్త యుగ నైపుణ్యాలు. ఈ నైపుణ్యాలు మీకు అత్యాధునికతను అందిస్తాయి. ఆ నైపుణ్యాలు మిమ్మల్ని మిగిలిన గుంపు నుండి వేరు చేస్తాయి. షార్ప్ మైండ్స్ (పదునైన మనస్సులు), ప్రాబ్లమ్ సాల్వింగ్ మైండ్స్(సమస్యను పరిష్కరించ గలిగే ఆలోచనా విధానాలు) ఇప్పుడు ఎక్కువగా కోరుతున్నారు. ఈ నైపుణ్యాలు భవిష్యత్తులో బాగా డిమాండ్ లో ఉంటాయి. . బట్టీ కొట్టి నేర్చుకోవడం , రూల్ బేస్డ్ లెర్నింగ్(నియమ ఆధారిత అభ్యాసం) గతానికి సంబంధించిన విషయాలు. ఇప్పుడు మనకు మేధో కూలీలు అవసరం లేదు. ఇటువంటి పనులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ



మేధస్సు ) మరియు మెషిన్ లెర్నింగ్ ద్వారా చేయబడతాయి. కంప్యూటర్లు చేయలేని నైపుణ్యాలు మనకు అవసరం. మన దేశం యొక్క మనుగడ మన మానవ సృజనాత్మకతపై ఆధారపడి ఉంటుంది. తగినంత సృజనాత్మక %×ు% వ్యక్తులు కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేస్తారు, సాంకేతిక నిపుణులు కొత్త చిప్‌లను కనిపెడతారు. విశిష్టత, పోటీతత్వ ప్రయోజనాలను కలిగి ఉండటం వల్ల పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవచ్చని అన్నారు. అమిత్ పోటీ షీట్‌ను ఆవిష్కరించి, పోటీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. 5 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పాల్గొనేవారు పెయింటింగ్, సృజనాత్మక డ్రాయింగ్ లేదా అక్కడికక్కడే ప్రకటించిన అంశంపై వారి ఊహను గీయాలి. చిత్రలేఖనం చేయవలసిన అంశం అప్పటికప్పుడే ప్రకటించారు. ఆ అంశం "నేను నా ఎదో ఒక కల నెరవేరాలని కోరుకుంటున్నాను". అనే అంశంపై చిన్నారులు చిత్రించారు. పాల్గొనేవారి వివిధ స్థాయిలను బట్టి పోటీ ఒక గంట నలభై ఐదు నిమిషాల నుండి రెండు గంటల నలభై ఐదు నిమిషాల వరకు కొనసాగింది. 17వ జాతీయ పోటీ-కలర్ చాంప్ '24, కళాత్మక ప్రతిభ యొక్క గొప్ప ప్రదర్శన, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కోయంబత్తూర్, ఢిల్లీ, జైపూర్ వంటి ఏడు భారతీయ రాష్ట్రాలు మరియు నగరాల నుండి పాల్గొన్నారు.గ్లోబాలార్ట్ ప్రోగ్రామ్ పిల్లల కళాత్మక , సృజనాత్మక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.కొన్నాళ్ల విరామం తర్వాత రెండోసారి ఈ కార్యక్రమం హైదరాబాద్‌కు వచ్చింది.%ూా% అకాడమీ



పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

ఇండియా వ్యవస్థాపకుడు, ఎండి దినేష్ విక్టర్ భారతదేశంలోని %+శ్రీశీఝశ్రీఖతీ% వెనుక ఉన్న శక్తి మాట్లాడుతూ ... వారు 2005 నుండి 95000 మంది విద్యార్థులకు కళలో శిక్షణ ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం మేము ఏడు రాష్ట్రాల్లోని 145 కేంద్రాలలో 11000 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని ఆయన పంచుకున్నారు. కళ అనేది సృజనాత్మక వ్యక్తీకరణ అని ఆయన అన్నారు. పిల్లలు విభిన్నంగా ఆలోచించి జీవితంలో భిన్నమైన అంశాలను ఎంచుకోవాలని ఆయన కోరారు.మలేషియాకు చెందిన గ్లోబాలార్ట్ వరల్డ్‌వైడ్ సహ వ్యవస్థాపకుడు %ది జూా% అజిన్ థాంగ్, 21 సంవత్సరాలుగా గ్లోబాలార్ట్ వరల్డ్‌వైడ్‌కు చీఫ్ ట్రైనర్‌గా కూడా సేవలందించారు, పోటీ ప్రారంభోత్సవంలో పాల్గొనేవారికి ఆలోచించి సృజనాత్మకంగా ఎదగాలని సూచించారు.భారతదేశం యొక్క తరువాతి తరం యొక్క వినూత్న ఆలోచనలను ప్రదర్శించే కార్యక్రమం ఇది. పిల్లలు ప్రత్యక్షంగా పోటీ పడుతున్నప్పుడు వారి సృజనాత్మకత ఆకస్మికంగా ప్రవహిస్తుంది, వారి ఊహాత్మక ఆలోచనలను కళాత్మక కళాఖండాలుగా నేయడం, అని ఆయన జోడించాడు. %ఔఔఖీ% సేవ్ ది టైగర్ మరియు క్లైమేట్ చేంజ్ కోసం ప్రచారాలలో గ్లోబాలార్ట్ పిల్లల పెయింటింగులు ప్రదర్శించింది. ఇండోనేషియాలోని బాలిలో 13 దేశాల నుండి వచ్చిన ప్రతినిధులతో 2వ ప్రపంచ మంత్రివర్గ సమావేశంలో కూడా పిల్లల పెయింటింగులు ప్రదర్శించబడ్డాయి, అవి గ్లోబాలార్ట్ ప్రశంసా పత్రాలను సంపాదించారు. ఈ పోటీ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను కూడా కలిగి ఉంది

# కవేలిగూడలో మంచినీటికి కటకట

## ఇటుకల తయారీ పరిశ్రమకు భగీరథ నీరు

శంషాబాద్, అక్టోబర్ 27( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం రామాంజపురం గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కవేలిగూడలో మంచినీటికి తీవ్ర కటకట నెలకొన్నది. గ్రామానికి సరఫరా కావాల్సిన మిషన్ భగీరథ కృష్ణ మంచినీటిని స్థానికంగా ఉన్న ఇటుకల తయారీ పరిశ్రమ వారు ఉపయోగించుకోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు గ్రామస్తులకు తగినంత మొత్తంలో మంచినీరు సరఫరా కాకపోవడం జరగడం లేదని స్థానిక నాయకుడు పల్నాటి మహేష్ కుమార్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ వాటర్ మెన్ అక్రమంగా నీటిని ఇటుకల తయారీ పరిశ్రమకు ఇస్తున్నట్లు స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామస్తులకు సక్రమంగా మంచినీటి సరఫరా అదే విధంగా చూడాలని మహేష్ కుమార్ కోరారు. ఓవైపు మంచినీటి కోసం స్థానికులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు ఆ నీటిని ఇటుకల పరిశ్రమకు ఇవ్వడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.



మిషన్ భగీరథ పైప్ లైన్ నుండి ఇటుక తయారీ కేంద్రానికి నీటిని తరలిస్తున్న దృశ్యం



తాగునీటితో ఇటుక తయారు చేస్తున్న నిర్వాకులు

# గిరిజన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి డిమాండ్.**

**తెలంగాణ గిరిజన సమాఖ్య బాలాపూర్ మండల నూతన కౌన్సిల్ అధ్యక్షులుగా జటావత్ రెడ్యా**

బాలాపూర్, అక్టోబర్ 27(ప్రభాత ఉదయం)గిరిజన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ గిరిజన సమాఖ్య బాలాపూర్ మండల సమావేశం గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జర్పుల శివ నాయక్ ఆధ్వర్యంలో లెనిన్ నగర్ లో రమావత్ చత్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు... దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని తత్ఫలితంగా గిరిజనులపై దాడి చేసే దోషులకు శిక్షలు పడటం లేదని పగడ్బందీగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు దక్కవలసిన భూములు దక్కకపోగా గిరిజనులు దున్నుకున్న భూములపై ప్రభుత్వ అధికారులు ఫారెస్ట్ అధికారులు పోలీసులు వారి భూముల నుండి వెళ్లగొట్టి గిరిజనుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని ఇది అన్యాయమని గిరిజనులకు దక్కాల్సిన వారి భూములు వారికి ఇచ్చి ప్రభుత్వం తరఫున పట్టా





మంజూరు చేయాలని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం ఎస్టీలకు జనాభాపరంగా కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలన్నారు. నిధులను దారి మళ్లించడం వల్ల గిరిజనులు అన్యాయానికి గురవుతున్నారని వారి అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. గిరిజన అభివృద్ధి కోసం కేటాయించడం వల్ల గిరిజన అభివృద్ధి సాధ్యమవుతుందని గిరిజన అభివృద్ధికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని గిరిజన చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలని లేకపోతే గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 265 కోట్ల గిరిజన కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు 32,122 మంది లబ్ధిదారులకు వెంటనే విడుదల చేసి నూతన యాక్షన్ ప్లాన్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం తెలంగాణ గిరిజన సమాఖ్య బాలాపూర్ మండల నూతన కౌన్సిల్ ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా జటావత్ రెడ్యా నాయక్ ,కార్యదర్శిగా రమావత్ చత్రు నాయక్ ఉపాధ్యక్షులుగా రవి నాయక్, సహాయ కార్యదర్శిగా కేతావత్ బాలు నాయక్, కోశాధికారిగా నేనావత్ కిషన్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా హన్మా నాయక్, కౌన్సిల్ సభ్యులుగా దత్తు నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్, శాఖ కార్యదర్శులు పిచ్చి రాజు, శంకరయ్య , రైతు సంఘం మండల కార్యదర్శి జాజాల అంజయ్య, కిరణ్ నాయక్,నవీన్ నాయక్, మధు నాయక్, నాగరాజు నాయక్, రాజేష్ నాయక్, మధు చారి, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న కొండ పరమేష్ గౌడ్

# దేశాన్ని ప్రేమించే వారందరూ బిజెపిలో చేరాలి: కొండ పరమేష్ గౌడ్

శంషాబాద్, అక్టోబర్ 27(ప్రభాత ఉదయం) దేశాన్ని ప్రేమించే వాళ్ళందరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని ఆ పార్టీ శంషాబాద్ మున్సిపల్ నాయకుడు కొండా పరమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. పార్టీ అధినాయకత్వం పిలుపుమేరకు శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులో పార్టీ సభ్యత్వాన్ని పూర్తి చేశారు. అధిష్టానం తమకు ఇచ్చిన టార్గెట్ కన్నా 100 మంది సభ్యులను ఎక్కువగా చేర్పించినట్లు పరమేష్ గౌడ్ తెలిపారు. బిజెపిలో చేరడానికి యువతీ యువకులతో మహిళలు వృద్ధులు కూడా ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచంలో బలమైన శక్తిగా ఆవిర్భవించిందని అన్నారు. శత్రు దేశాలు సైతం భారత్ ముందు తలవంచుకునే పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల నియోజకవర్గం లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వంలో బిజెపి గ్రామస్థాయి నుంచి పటిష్టంగా మారుతున్నదని పరమేష్ గౌడ్ తెలిపారు.

# రైతు బాగుంటే దేశం బాగుంటుంది

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

కొత్తకోట, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం) రైతు బాగుంటే దేశం బాగుంటుంది అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.ఆదివారం కొత్తకోట మండల కేంద్రంలోని బిపిఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన చెరుకు అభివృద్ధి సంఘం అధ్యక్షులుగా నియమితులైన పాపయ్య గారిచంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ... చక్కెర కర్మాగారం,జీవ ఇంధనాల పరిశ్రమలను నెలకొల్పేందుకు సహకరించే ముందు పరిశ్రమలను మార్చారాని విమర్శించారు.వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనిచెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 అడ్వాన్స్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. నిన్న జరిగిన కాబినెట్ సమావేశంలో పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇంజనీరింగ్,లాకళాశాల కూడా మంజూరు చేసామని తెలిపారు.నిరుద్యోగ యువత ఉపాధి కలిగించే



సి డి సి చైర్మన్ గా నియమితులైన చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి

బంగారు బాతులాంటి హైదరాబాదును మనమందరం వినియోగించుకొవాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్ర వ్యాప్తంగా 64 అడ్వాన్స్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.భవిష్యత్తు లో నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశలు మెరుగుపడుతాయాని హామీఇచ్చారు. విద్య,వైద్యం, వ్యవసాయం,ఉపాధి రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి





సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

సారిస్తుందన్నారు.తొమ్మిది మాసాలలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ,పదోన్నతులు,బదిలీలు ఎటువంటి విమర్శ లేకుండా చేపట్టామన్నారు.

**వనపర్తి జిల్లా**

స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో భాగం స్పోర్ట్స్ స్కూల్ అవకాశం మెండుగా ఉందన్నారు.విద్య,వైద్యం,వ్యవసాయం,ఉపాధి రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో,దేవరకద్ర ఎమ్మెల్యేమధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,



సి డి సి చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న మాజీ టిడిపి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి

మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ పి జె బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు బోయెజ్,కృష్ణారెడ్డి, బీచుపల్లి,మేస్త్రి శ్రీను, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వేముల శ్రీనివాసరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, రాచాల యుగేందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మిషేక్, లతీఫ్, సలీం ఖాన్, సుభాష్, సుజ్ఞానం, జే కే రాజు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శివరాములు, నవీన్ కుమార్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.